క్లుప్తంగా

నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ఎన్నిక


మాట్లాడుతున్న కోటేశ్వరరావు

దర్శి: ఏపీ పంచాయతీ రాజ్ నాలుగో తరగతి నియోజకవర్గ ఉద్యోగుల సంఘం ఎన్నికలు ఆదివారం జరిగాయి. ఈఎన్నికల్లో గౌరవ అధ్యక్షుడిగా జే గిరిబాబు, ప్రెసిడెంట్‌గా కే కోటేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా జీ భవాని, సెక్రటరీగా పీ నాగమునిష్, జాయింట్ సెక్రటరీగా పీ సుశీల, ట్రెజరర్ ఏ పుల్లమ్మ, కోఆప్షన్ నెంబర్‌గా కే ప్రభావతిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎలక్షన్ అధికారిగా జిల్లా మాజీ అధ్యక్షుడు వై పోలయ్య, పరిశీలకుడిగా కే శ్రీనులు వ్యవహరించారు. ఈసందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ప్రెసిడెంట్‌గా ఎన్నుకున్నందుకు ఉద్యోగుల అభ్యున్నతికి కలసి కట్టుగా కృషి చేస్తామన్నారు.

గంగమ్మ తల్లికి బూచేపల్లి ప్రత్యేక పూజలు


గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న బూచేపల్లి

తాళ్లూరు: జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గుంటి గంగ భవాని అమ్మవారికి దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి పుట్టిన రోజు, శ్రీ రామ నవమి పండగ సందర్భంగా ఆదివారం బూచేపల్లి కుటుంబ సభ్యులు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారులు మెట్టల బాలరాజు, పీ .విజయలక్ష్మి మూల విరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ బ్రాహ్మణ అర్చకులు కామేశ్వర్ శర్మ అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో గుంటపల్లి వాసు, చైర్మన్ గురుబ్రహ్మం ఆర్‌ఎ కె .ప్రసాద్, ఆలయ సిబ్బంది భక్తులకు వసతులు కలిగించారు.

గొప్ప ఆదర్శాలకు ప్రతీక.. శ్రీరామనవమి

ఒంగోలు టౌన్: సీతారాముల కళ్యాణం కేవలం ఒక వివాహ వేడుక మాత్రమే కాదని, గొప్ప ఆదర్శాలకు ప్రతీకగా నిలుస్తుందని ఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు. ఆదివారం జిల్లా పోలీసు క్వార్టర్స్‌లోని సీతారామచంద్రస్వామి దేవస్థానంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణంలో సతీసమేతంగా పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. వేద మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల మధ్య సంప్రదాయబద్ధంగా మాంగల్యధారణ, తలంబ్రాల ఘట్టాలను, సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీరాముడు ఆచరించిన జీవన విధానం పరిపూర్ణ మానవ జీవితానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తుందని చెప్పారు. సీతారాముల జీవిత చరిత్ర ప్రజలందరికీ ఆదర్శనీయమని, కరుణ, దయ, నీతి, చిత్తశుద్ధి, ప్రేమ, ధర్మం, సత్యం ఆచరించి మార్గదర్శకంగా నిలవాలని కోరుకున్నారు. శ్రీరామనవమి పండుగను ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఆర్ ఏఎస్పీ అశోక్ బాబు, డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, ఐటీ కోర్ సీఐ సూర్యనారాయణ, టూటౌన్ సీఐ మేడా శ్రీనివాసరావు, తాలూకా సీఐ అజయ్ కుమార్, ఆర్ఐలు సీతారామిరెడ్డి, రమణారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు యం.రమణ దీక్షితులు, యం.దక్షిణామూర్తి సీతారామచంద్రస్వామి భక్తజన సేవా సమితి సభ్యులు, పోలీసు సిబ్బంది, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

64 బ్యాగుల రేషన్ బియ్యం స్వాధీనం

తాళ్లూరు: మండలంలోని తూర్పుగంగవరంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యంను ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు శనివారం రాత్రి స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల మేరకు.. తూర్పుగంగవరానికి చెందిన ఒక వ్యక్తి 64 రైస్ బ్యాగులు అక్రమంగా తరలిస్తున్నాడన్న సమాచారంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి సిరిగిరి రాధకృష్ణా రేషన్ బియ్యంను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.93 ఉంటుందని, ఆదివారం పంచనామా నిర్వహించి నిందితుడిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎస్ మల్లికార్జునరావు తెలిపారు.

రామాలయ నూతన కమిటీ ఎన్నిక

కొనకనమిట్ల: మండలంలోని చినారికట్ల గ్రామంలో గంగా పార్వతీ సమేత చెన్నమల్లేశ్వరస్వామి కోదండ రామాలయం నూతన పాలక మండలిని ఆదివారం ఏకగ్రీంగా ఎన్నుకున్నారు. మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి, పారిశ్రామిక వేత్త ఉడుముల లక్ష్మీనారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీంగా ఎన్నుకునేందుకు తీర్మానించారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా గోదా వెలుగొండారెడ్డి, వైస్ చైర్మన్‌గా ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, కోశాధికారిగా ఏలూరి సంజీవరెడ్డితో పాటు మరికొంతమంది సభ్యులను ఎన్నుకుని ప్రమాణాస్వీకారం చేయించారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. తొలుత శ్రీరామనవమి సందర్భంగా ఆలయంలో సీతారాముల కల్యాణం నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.


పెద్దదోర్నాలలో సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం


వైపాలెం: కనుల విందుగా జరుగుతున్న సీతారాముల కల్యాణం


త్రిపురాంతకం కోదండరామస్వామి ఆలయంలో స్వామి వారి కల్యాణం

కమనీయం.. రాములోరి కల్యాణం

- ఊరూవాడా శ్రీరామనవమి పండుగ
- వైభవంగా సీతారాముల కల్యాణం
- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

దర్శి/దొనకొండ/కురిచేడు: క్రమశిక్షణ కలిగినవాడు. వీరుడు, సాహసికుడు. వేదాలు తెలిసివాడు. చేసిన మేలును మరవనివాడు. సత్యవాక్పరిపాలకుడు, గుణవంతుడు, సర్వ జీవుల పట్ల దయకలిగినవాడు. ధైరశాలి, క్రోధాన్ని జయించివాడు.. ధీశాలి ఈ లక్షణాలన్నీ ఉన్న ఒకే ఒక్క వ్యక్తి శ్రీరాముడు. ఆదివారం శ్రీరామనవమిని ప్రజలు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. దర్శి నియోజకర్గంలో శ్రీరామ నవమి పర్వదినం సందర్భగా సీతారాముల వారి కళ్యాణం ఆలయాల్లో వైభవంగా నిర్వహించారు. వీధుల్లో చలువ పందిళ్లువేసి రాములు వారి చిత్రపటాలకు పూజా కార్యక్రమాలు, కల్యాణ మహోత్సవాలు నిర్వహించారు. పట్టణంలోని కొత్తపాలెం సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. పొదిలిరోడ్డులోని గాంధీన గర్‌లో కోదండరామాలయంలో కల్యాణం ఘనంగా నిర్వహించారు. అద్దంకి రోడ్డులోని రామాలయంలో, ఆటోనగర్‌లోని సీతారామా ఆటో నగర్‌కమిటీ ఆధ్వర్యంలో కల్యాణం వైభవంగా జరిపించారు. అనంతరం పానకం, వడపప్పు, ప్రసాదాలు వితరణ చేశారు.

☛ దొనకొండలోని ఆనంద ఆశ్రమంలో సీతా సమేత శ్రీరామచంద్రమూర్తి లక్ష్మణ, ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం 6 గంటల నుంచిభక్తులు వడ పప్పు, పానకం సమర్పించి సామూహిక హారతులు ఇచ్చారు. భైరవానంద స్వామి ఏర్పాట్లు చేశారు. అరబస్తాన్ వీధిలో భక్తాంజనేయస్వామి దేవాలయంలో శ్రీరామనవమి సందర్భంగా భక్తులు పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ నరసింహారావు, గోనుగుంట్ల హరి, రాధాక్రిష్ణ, కదం శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.

☛ కురిచేడులో స్థానిక పాత పోలీసు స్టేషన్ సెంటరులో హిందువులు, ముస్లింలు కలసి సీతారాముల కళ్యాణం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంనిర్వహించారు.

పెద్దదోర్నాల: శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల ప్రజలు నవమి పర్వదినాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని రాముల వారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పర్వదినం సందర్భంగా ఆలయాల ముందు చలువ పందిళ్లను ఏర్పాటు చేసి భక్తులకు అసౌకర్యం కలగకుండా పలు ఆలయాల కమిటీలు ప్రత్యేక చర్యలు చేపట్టాయి. ఈ సందర్భంగా మంగళవాయిద్యాలు, మేళతాళాల మధ్య అర్చకుల వేదమంత్రాల నడుమ శ్రీ సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కమనీయ దృశ్యాలు వీక్షించేందుకు భక్తులు భారీగా ఆలయాల్లో బారులు తీరారు. మండల కేంద్రంలోని శ్రీ సీతారామస్వామి ఆలయంలో వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయ అర్చకులు బి.రామ ప్రసాదశర్మ ఆధ్వర్యంలో స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ పానకం, వడపప్పులను పంపిణీ చేసింది. ఐనముక్కలలోని రామాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.


దొనకొండ ఆనంద ఆశ్రమంలో అలంకరణలో రామ, లక్ష్మణ, సీతాదేవి


వైపాలెం: రాములోరి కల్యాణంలో పాల్గొన్న భక్తులు

పెద్దారవీడు: మండలంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో రామాలయాల్లో ప్రత్యేక పూజలు ఆదివారం నిర్వహించారు. పెద్దారవీడులో అర్చకులు మేడవరం రాఘవేంద్ర ఆధ్వర్యంలో వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ సీతారాముల శాంతి కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. సీతారామ, లక్ష్మణ, ఆంజనేయ స్వాముల విగ్రహాలకు పట్టువస్త్రాలు, పసిడి, రజిత ఆభరణాలు, పూలమాలతో అందంగా అలంకరించారు ఆదర్శ పురుషుడైన శ్రీరాముని జన్మదినం, కల్యాణ మహోత్సవం ఒకే రోజు రావడం శుభపరిణమం, ఆ దేవదేవుని కల్యాణం తిలకిస్తే సకల పాపహరమని, సుఖసంతోషాలకు ఆలవాలమని పురణాలు చెబుతున్నాయని అర్చకులు భక్తులకు వివరించారు. మహిళలు అధిక సంఖ్యలో కళ్యాణంలో పాల్గొని తిలకించారు. రాత్రి సీతారామలక్ష్మణ, ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి గ్రామంలో గ్రామోత్సవం చేశారు. స్వామి, అమ్మవార్లు ఇంటి వద్దకు రాగానే మహిళలు బిందెతో వారుపోసి కాయకర్పూరం సమర్పించారు. మొక్కుబడులు ఉన్న భక్తులు పానకం, వడపప్పు స్వామి వారికి సమర్పించిన అనంతరం పిల్లలు, పెద్దలకు పంపిణీ చేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

యర్రగొండపాలెం: స్థానిక రామాలయంలో సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయం ముందు చలువ పందిరివేసి, రాములోరికి వేదిక ఏర్పాటు చేసి వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. పట్టణంలో ఉన్న భక్తులు అక్కడికి చేరి కాల్యాణాన్ని కనులపండుగగా తిలకించారు. అనంతరం జరిగిన ప్రత్యేక పూజల్లో భక్తులు పాల్గొన్నారు.


పుల్లలచెరువు: మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం శ్రీరామనవమి వేడుకలను ఘనంగానిర్వహించారు. పలు ఆలయాల్లో సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. పుల్లలచెరువులోని శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో ఆలయ పూజారి అనంతాచార్యులు ఆధ్వర్యంలో కల్యాణం ఘనంగా ఎంతో వైభవంగానిర్వహించారు. భక్తులు పాల్గొని అమ్మవారి ఎదురుకోలాటం నిర్వహించి అనంతరం కన్నుల పండుగగా వేదమంత్రాల మధ్య రాములోరి కల్యాణం నిర్వహించారు. ప్రత్యేకంగా ఈ సంవత్సరం అమ్మవారికి ప్రముఖ వ్యాపారవేత్త ఉమ ఆధ్వర్యంలో ముత్యాల తలంబ్రాలతో నిర్వహించారు. ప్రముఖ ఎరువుల వ్యాపారి గజ్జల్లి శ్రీనివాసరావు దాదాపు రూ. 40 వేలతో రాములోరికి మకరతోరం ప్రత్యేకం చేయించారు. గోపవరపు చెన్నకేశవులు స్వామివారి ఊరేగింపు పల్లకిని రూ. 50 వేలతో ప్రత్యేకం చేయించారు.

పెద్దారవీడు: శ్రీరామనవమి సందర్భంగా గ్రామ గ్రామాణ, వాడవాడలా రామాలయాల్లో ఉత్సవాలు ఆదివారం నిర్వహించారు. సీతారాముల కల్యాణ మహోత్సావాన్ని మండపాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం విశేషం. మండలంలోని రామాలయాల్లో శ్రీరాముని వేడుకలు రంగ రంగా వైభవంగా జరిగాయి. త్రిపురాంతకంలోని కోదండ రామస్వామి, సీతారామస్వామి, వీరాంజనేయస్వామి ఆలయాల్లో ఉత్సవమూర్తులకు కళ్యాణ మహోత్సవం భక్తులు నిర్వహించారు. పెద్దసంఖ్యలో రామ భక్తులు సీతారామ కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు.

తాళ్లూరు: మండలంలోని బెల్లంకొండవారి పాలెం గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా పూజారి ఆదిత్య, సీతారాములను అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ చైర్మన్ కే గోపాల్ రెడ్డి, నరసింహారావు ఆధ్వర్యంలో, ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు పానకం, వడపప్పు, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.


కురిచేడు: సీతారాముల కల్యాణం చేస్తున్న భక్తులు


తాళ్లూరులో ప్రత్యేక అలంకరణలో సీతారాములు


పెద్దారవీడులో సీతారాముల స్వామికి హారతులు ఇస్తున్న అర్చకులు


కొత్తపాలెం రామాలయంలో నిర్వహిస్తున్న సీతారాముల కల్యాణం


దొనకొండ అరబస్తాన్ ఆంజనేయస్వామి ఆలయంలో సీతారాములు


పెద్దారవీడు: ఉత్సవమూర్తులను ఊరేగిస్తున్న భక్తులు

మళ్లీ వచ్చేది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే


కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే శివప్రసాద్‌రెడ్డి


ఎమ్మెల్యే బూచేపల్లిని, జెడ్పీ చైర్ పర్సన్ వెంకాయమ్మను సత్కరిస్తున్న పార్టీ నాయకులు

- ఘనంగా ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు

దర్శి/కురిచేడు/తాళ్లూరు/దొనకొండ: ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పుట్టిన రోజు సందర్భంగా అభిమానులు దర్శిలో భారీగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. పార్టీ కార్యాలయానికి వచ్చిన బూచేపల్లికి, జెడ్పీ చైర్ పర్సన్ వెంకాయమ్మకు వేలాది మంది కార్యకర్తలు దుశ్శాలువాలు, గజమాలలు, పూల బొకేలతో ఘనస్వాగతం పలికారు. వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో 'బూచేపల్లి శివన్న ఎమ్మెల్యే'అనే పేరుతో ఏర్పాటు చేసిన కేక్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బూచేపల్లి పుట్టిన రోజు సందర్భంగా దొనకొండ మండలం మల్లంపేట వైఎస్సార్ సీపీ అభిమానులు తయారు చేసిన నూతన పాటను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి (బన్నీ), మండల పార్టీ కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, ఎంపీపీ బొరిగొర్ల ఉషా మురళీ, సుంకర సునీతా బ్రహ్మానందరెడ్డి, జెడ్పీటీసీలు తాతపూడి రత్నరాజు, నుసుం వెంకటనాగిరెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు గొంగటి శ్రీకాంత్‌రెడ్డి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ మాజీ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, వైద్యవిభాగం అధికార ప్రతినిధి డాక్టర్ ఎస్ఎం బాషా, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శులు దుగ్గిరెడ్డి నారాయణరెడ్డి, షేక్ అమీర్ జిల్లా ఉపాధ్యక్షులు కేవీరెడ్డి, మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి మేడికొండ జయంతి, కర్ణ శిరీష వెంకటరెడ్డి, కాకర్ల కృష్ణారెడ్డి పార్టీ అనుబంధ నాయకులు పాల్గొన్నారు.

దొనకొండలో..

బూచేపల్లి శివప్రసాదరెడ్డి జన్మదిన వేడుకలను మండల కన్వీనర్ కాకర్ల క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. దొనకొండ ముస్లిం నాయకులు, పార్టీ నాయకుడు సయ్యద్ ముజాయిద్ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బత్తుల వెంకట సుబ్బయ్య యాదవ్, కాలూరి రమణయ్య, బీమిని వెంకటేశ్వర్లు, నూనె వెంకటరెడ్డి, యద్దనపూడి జాన్‌ప్రకాష్, బాపనపల్లి శ్రీను, బండారు రాజు, వీరపనేని చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

- కురిచేడులో బూచేపల్లి జన్మదిన వేడుకల సందర్భంగా బస్టాండ్ సెంటరులో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కురిచేడు మండల కన్వీనర్ యన్నా బత్తినసుబ్బయ్య, జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గోగులముడి లింగారెడ్డి, నియోజకవర్గ పంచాయతీరాజ్ విభాగం కన్వీనరు మేరువ సుబ్బారెడ్డి, బీసీ సెల్ కన్వీనరు నిమ్మకాయల రాజయ్య, మండల పార్టీ కన్వీనరు వైవీ సుబ్బయ్య, ఎంపీటీసీలు ఆవుల లక్ష్మివెంకటరెడ్డి, కానాల శివారెడ్డి, కురిచేడు సర్పంచ్ కేసనపల్లి కృష్ణయ్య, సొసైటీ మాజీ అధ్యక్షుడు ఊట్ల వెంకటేశ్వర్లు, నాగిరెడ్డి పాల్గొన్నారు.
- తాళ్లూరు మండలంలో ఎమ్మెల్యే శివప్రసాద్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు మండల నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మండల కన్వీనర్ తూము సుబ్బారెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శిలు పోశం మధుసూదన్ రెడ్డి, ఐవీ సుబ్బారెడ్డి, జిల్లా సర్పంచుల సంఘం ఉపాధ్యకులు మారం ఇంద్రసేనారెడ్డి, ముండ్లమూరు ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానందం రెడ్డి, సర్పంచులు కోట శివలక్ష్మి వెంకటరామిరెడ్డి, గంగమ్మ దేవస్థానం మాజీ చైర్మన్ కటకం శెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆవిర్భావ దినోత్సవం


పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు

త్రిపురాంతకం: భారతీయ జనతా పార్టీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా అధ్యక్షుడు శగం శ్రీనివాసులు సూచనల మేరకు మండలంలో త్రిపురాంతకంలో భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొంద్రు పిచ్చయ్య, మండల అధ్యక్షులు మల్లికార్జున, సీనియర్ నాయకులు విశ్వనాథం, నర్సయ్య, సోమశేఖర్, రమేష్, పూర్ణయ్య, శ్రీను, రంగయ్య, గురునాథం, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దారవీడు: మండలంలో గొబ్బూరు గ్రామంలో బీజేఎంవై రాష్ట్ర ఐటీసెల్ కన్వీనర్ జి. వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆదివారం ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ పరిపాలనలో దేశం సుభిక్షంగా ఉందని, దేశంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి విరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బొచ్చు మల్లారెడ్డి, జిల్లా ఉపాధ్యాక్షులు గ్రంథే సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు బొచ్చు కోటిరెడ్డి, లీగల్ సెల్ కన్వీనర్ కడియం రామయ్య, బీజేవైఎం మండల అధ్యక్షుడు పాలంకయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

కురిచేడు: భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం పార్టీ జెండాను జిల్లా నాయకుడు కే నాగేశ్వరరావు ఆవిష్కరించారు. దేశంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీగా బీజేపీ అవతరించిందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కే నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు కమతం సుధాకర రెడ్డి, నాయకులు పిచ్చయ్య, డి వెంకటరెడ్డి, శివ రామకృష్ణ, రోశిరెడ్డి, కే సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల చలివేంద్రాలు ప్రారంభం

సంతనూతలపాడు: స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సంతనూతలపాడు సబ్ ఇన్‌స్పెక్టర్ వేజెండ్ల అజయ్‌బాబు ఆదివారం ప్రారంభించారు. ఆర్యవైశ్య కళ్యాణ మండపం కమిటీ ఆధ్వర్యంలో శిఘాకొల్లి కోటంశెట్టి, వెంకట సుబ్బమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు, బెంగళూరుకు చెందిన ఇంజినీర్ శిఘాకొల్లి సత్యనారాయణ ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపం కమిటీ అధ్యక్షుడు వేమా మల్లేశ్వరరావు, ఉపాధ్యక్షుడు శిఘాకొల్లి సత్యనారాయణ, సెక్రటరీ పబ్బిశెట్టి ఆంజనేయులు, కోశాధికారి వేమా చిన వెంకట కృష్ణారావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో...

సంతనూతలపాడు బస్టాండ్ ప్రాంగణంలో వాసవీ క్లబ్, వాసవీ మహిళా క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం వాసవీ క్లబ్ జోనల్ చైర్మన్ పబ్బిశెట్టి గోవర్ధన్ ప్రారంభించారు. సంతనూతలపాడుకు చెందిన జి.వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం వారి కుమారుడు, వాసవీ క్లబ్ జిల్లా ప్రతినిధి జీఎల్ ప్రసాదరావు, తదితరులు ఆధ్వర్యంలో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మొదటిరోజు సంతనూతలపాడుకు చెందిన శిఘాకొల్లి వెంకటేశ్వర్లు అలియాస్ బాబు జ్ఞాపకార్థం వారి కుమారుడు రాజేష్ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఒంగోలు ఆర్టీసీ ఎంఎఫ్ పి.నాగరాజు, వాసవీ క్లబ్ జిల్లా సహాయ కార్యదర్శివేమూరినాగేంద్ర ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న వాసవీ క్లబ్ ప్రతినిధులు

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
మార్కాపురం డివిజన్
99516 02963 (మార్కాపురం)
99122 25435 (గిద్దలూరు)
Office mail : sakshiongads@gmail.com